ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 14-06-2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత విమానాల సముహంలో ఉన్న 34 బోయింగ్ 787 విమానాలపై పటిష్టమైన పర్యవేక్షణ కోసం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ( DGCA) ఆదేశాలిచ్చిందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

2. భారత వైమానిక దళ అసమాన పరాక్రమానికి ఆపరేషన్ సిందూర్ నిలువెత్తు నిదర్శనమని భారత వైమానిక దళ చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ A.P. సింగ్ అన్నారు.

3. రక్తదానం మానవాళి పట్ల నిర్వహించే ఒక పవిత్ర కర్తవ్యమని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.

4. కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టు నిరుపయోగంగా ప్రకటించి పూర్తిగా వదిలేయాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

**AHMEDABAD CRASH:**

భారత విమానాల సముహంలో ఉన్న 34 బోయింగ్ 787 విమానాలపై పటిష్టమైన పర్యవేక్షణ కోసం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (DGCA) ఆదేశాలిచ్చిందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. న్యూఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మంత్రి... ఇందుకోసం జరిపిన అత్యవసర చర్యగా 8 విమానాల తనిఖీ ఇప్పటికే

పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసేందుకు హోం శాఖ కార్యదర్శి చైర్మన్ గా, వివిధ రంగాల నిపుణులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

**BYTE ... NAIDU**

ప్రమాదం జరిగిన వెంటనే విమానాల చుట్టు జరిగే ప్రమాదాలపై దర్యాప్తు చేసేందుకు ఎయిర్ క్రాఫ్ట్ ఆక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ ను పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు. ఎయిరిండియా విమానం కూలడానికి కొన్ని క్షణాల ముందు వాస్తవంగా జరిగిన కొన్ని ఘటనలపై వివరాలను అందించే బ్లాక్ బాక్స్ ను AAIB కనుగొందని ఆయన తెలిపారు.

**NSD**

**CHIEF OF AIR STAFF:**

భారత వైమానిక దళ అసమాన పరాక్రమానికి ఆపరేషన్ సిందూర్ నిలువెత్తు నిదర్శనమని భారత వైమానిక దళ చీఫ్ , ఎయిర్ చీఫ్ మార్షల్ A.P. సింగ్ అన్నారు. శత్రువు లపై వేగంగా, ఖచ్చితమైన, నిర్ణయాత్మకమైన ప్రతిదాడి చేయగల మన వైమానిక దళ సామర్థ్యాన్ని ఆపరేషన్ సిందూర్ నిరూపించిందని ఆయన అన్నారు. హైదరాబాద్, దుండిగల్ సమీపంలోని, 215 విభాగాలు గల ఎయిర్ ఫోర్స్ అకాడమీలో జరిగిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ నుద్దేశించి ఆయన ఈ ఉదయం ప్రసంగించారు. దేశ సేవలో అంకితభావం , క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని ఈ సందర్భంగా కొత్తగా కమిషన్ అయిన అధికారులకు AP సింగ్ పిలుపునిచ్చారు. భారత వైమానిక దళ సంప్రదాయాలను కొనసాగిస్తూ , ఆధునిక యుద్ధ సాంకేతికతలపై అవగాహన పెంచుకోవాలన్నారు. భారత వైమానిక దళం వివిధ విభాగాల్లో భర్తీ అవుతున్న ఫ్లైట్ క్యాడెట్ల ప్రీ-కమిషనింగ్ శిక్షణను పూర్తి చేసుకున్నా 254 మంది ఈ సందర్భంగా పాసింగ్ అవుట్ పెరేడ్ లో పాల్గొన్నారు. ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ఈ కవాతును సమీక్షించి, గౌరవవందనం స్వీకరించారు.

**MSL**

**BLOOD DONATION:**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సంకృతి AT రాజ్ భవన్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన తెలంగాణ గవర్నర్, భారత రెడ్ క్రాస్ సొసైటీ ( IRCS) అధ్యక్షుడు జిష్ణుదేవ్ వర్మ స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ గవర్నర్... స్వచ్ఛంద రక్తదాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం ప్రాణ రక్షణ కోసం చేసే సేవగా, మానవాళి పట్ల నిర్వహించే ఒక పవిత్ర కర్తవ్యంగా ఆయన అభివర్ణించారు. నిస్వార్థంగా చేసే స్వచ్ఛంద రక్తదానాలు ప్రాణాలను కాపాడడమే కాకుండా వారి కుటుంబాల పాలిట ఆశాజనకంగా ఉంటున్నాయని అన్నారు.

**MSL**

**NTA-NEET RESULT:**

దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ 2025 ఫలితాలను ఎన్‌టీఏ (NTA) అధికారులు విడుదల చేశారు. కాగా, అధికారిక వెబ్ సైట్ ntaneet.nic.in లో స్కోర్ కార్డులు అందుబాటులో ఉంటాయని, అభ్యర్థులు స్కోర్ కార్డులను డౌన్ లోడ్ చేసుకుని మెరిట్ లిస్ట్ వివరాలను పొందవచ్చని NTA తెలిపింది. రాజస్థాన్ కు చెందిన మహేష్ కుమార్ మొదటి స్థానంలో నిలబడగా, మధ్యప్రదేశ్ కు చెందిన ఉత్కర్ష్ అవదియా రెండవ స్థానంలో, మహారాష్ట్రకు చెందిన క్రిషాంగ్ జోషి మూడవ స్థానంలో నిలిచారు.

**NSD**

**CM:**

రాష్ట్రంలో 20 మంది కంటే ఎక్కువ మంది పిల్లలున్నా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఈ విద్యా సంవత్సరంలో 571 కొత్త ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. విద్యా శాఖ ఉన్నతాధికారులతో నిన్న జరిగిన జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... కొత్త విద్యా సంవత్సరానికి పాఠశాలల పున ప్రారంభం

నేపథ్యంలో రాష్ట్రంలోని పిల్లలందరికి విద్యను అందుబాటులో తెచ్చే లక్ష్యంతో పాఠశాలల విస్తరణకు పూనుకున్నట్లు తెలిపారు.

**PN**

## BREAK

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**భారతీయ జనతా పార్టీ**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సంస్థల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని NVSS భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం" అని ప్రభాకర్ జోస్యం చెప్పారు. ఈరోజు పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ... జస్టిస్ PC పీసీ ఘోష్ కమిషన్ ఎదుట BRS హాజరైన టో ఆ బి ఆర్ ఎస్ పార్టీ ఎదుట విచారణకు ఇటీవల హాజరై నాయకులు.. క్యాబినెట్ నిర్ణయం మేరకే అంతా జరిగిందని తప్పుడు సమాధానం ఇచ్చారని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు కాళేశ్వరం ప్రాజెక్టులో తప్పులు జరుగుతున్నా సరిచేయలేదని ఆరోపించారు.

**పిఎస్**

**అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ప్రతిపాదనల ప్రకారం ఇండ్ల నిర్మాణానికి నిధుల మంజూరు చేస్తామని ఎస్సీ ఎస్టీ మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపల్

కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలానికి చెందిన 699 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి లక్మణ్ కుమార్ మాట్లాడుతూ పేదింటి వారి సొంత ఇంటి కలను నెరవేర్చాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు.

సౌండ్ బైట్ ... లక్ష్మణ్

పిటిసి, జగిత్యాల

**లోక్ అదాలత్**

రాజీ మార్గమే రాజ మార్గమని, ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న ఎలాంటి న్యాయ సమస్యలైనా లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకుంటే, అప్పీల్ కి వెళ్లే అవకాశం ఉండదని, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ అన్నారు. ఈరోజు సిరిసిల్లలో జరిగిన లోక్ అదాలత్ లో ఆమె మాట్లాడుతూ... న్యాయవాదులు, పోలీసులు, కక్షిధారులు ఒకరికొకరు సమన్వయంతో వ్యవహరించి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**CPI:**

కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టు నిరుపయోగంగా ప్రకటించి పూర్తిగా వదిలేయాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు . ఈ ప్రాజెక్ట్ కోసం ఇకపై ప్రభుత్వ నిధులు కేటాయించ వద్దని అన్నారు . ఈరోజు సిపిఐ పార్టీ కార్యాలయంలో సాంబశివరావు మాట్లాడుతూ... 'కాళేశ్వరానికి అన్నీ నేనే అన్న మాజీ ముఖ్యమంత్రి, చంద్రశేఖరరావు ఇప్పుడు తనకు సంబంధం లేదంటున్నార ని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యానికి విరుద్ధంగా ప్రస్తుతం ఎల్లంపల్లి వ్యవస్థ ద్వారా నీటిని అందిస్తున్నందున ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేదని సీపీఐ ఎమ్మెల్యే నిలదీశారు.

**SHANKAR**

**అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం**

అత్యవసర సమయాల్లో ఎదుటి వారి ప్రాణాలను కాపాడడంలో తన వంతుగా తన పుట్టినరోజు , పెళ్లి రోజున 49 సార్లు రక్తదానం చేస్తున్న ఆపద్బాంధవుడిగా వట్టెం మురళీకృష్ణ వనపర్తి జిల్లా ప్రజల మన్నలను పొందుతున్నారు. అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆయన ఆకాశవాణితో మాట్లాడారు.

సౌండ్ బైట్: వట్టెం సత్యనారాయణ మురళి కృష్ణ

పిటిసి, వనపర్తి జిల్లా

**WEATHER:**

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో రానున్న నాలుగు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. రానున్న 4, 5 రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులతో పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ లోని వాతావరణ హెచ్చరిక కేంద్రం తన రోజువారి నివేదికలో పేర్కొంది. నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉండడంతో గత 24 గంటల్లో తెలంగాణలో కొన్ని చోట్ల వర్షాలు కురిశాయని తన నివేదికలో పేర్కొంది.

**PN**

**రక్తదానం – రాజన్న సిరిసిల్ల**

రక్తదానం ప్రాణదానంతో సమానమని , మనం ఇచ్చే రక్తం వేరొకరి నిండు ప్రాణాలను కాపాడుతుందని, రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రజిత అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం లోని అంబేద్కర్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.

**బైట్ … డాక్టర్ రజిత**

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**IH PRO LEAGUE INDIAVS AUSTRALIA:**

బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లో జరిగిన భారత పురుషుల హాకీ జట్టు ఆస్ట్రేలియా చేతిలో 2-3 స్కోర్ తేడాతో ఓటమి పాలైంది. ఇది FIH ప్రో లీగ్ యూరోపియన్ లెగ్‌లో వరుసగా ఐదవ ఓటమి . భారత్ ప్రారంభంలో బలంగా కనిపించి నప్పటికి, ఫార్వర్డ్ అభిషేక్ రెండుసార్లు గోల్ చేయడంతో భారత్ కు 2-0 ఆధిక్యం లభించింది. అయితే , ఆస్ట్రేలియా దృఢ సంకల్పంతో తిరిగి వచ్చి , ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో విజయాన్ని ఖాయం చేసుకుంది.

**NSD**

**TPCC:**

ఓబిసిల ఐక్యత అత్యంత ఆవశ్యకమని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. రాజకీయ పరిధులకు అతీతంగా ఎదుగుతూ ఓబిసి లు సామాజికంగా భాగస్వాములు కావాలని కోరారు. గాంధిభవన్ లో పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు జరిగిన ఓబిసి పోరుబాట పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ... ఓబిసి లు రాజకీయ ఓటు బ్యాంకుగా పరిగణించబడుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. నేడు ఓబిసిలు న్యాయాన్ని, ప్రాతినిధ్యాన్ని కోరుకుంటున్నారని, సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

**PN**

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం
7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**CHIEF OF AIR STAFF**: Air Chief Marshal Chief of Air Staff AP Singh today said Operation Sindoor showcased exceptional coordination, synergy, and integration within the armed forces. He said "Operation Sindoor stands as a shining testament to the unparalleled prowess of the Indian Air Force (IAF).He said Air Force demonstrated its capability to deliver swift, precise, and decisive blows to the enemy. The IAF Chief reviewed the Combined Graduation Parade of 215 courses at Air Force Academy in Dundigal on the outskirts of Hyderabad. He said the IAF has been and will always remain the first responder. Stating that the battlefield is going to be more complex, Singh called upon young officers to continuously train and retrain to succeed in future conflicts. The future challenges will require young officer to be totally committed, focussed, innovative, and passionate about your job. Singh instructed the young officers to keep furthering the spirit of bonding in the armed forces as they grow in service. On the occasion, nine officers from the Indian Navy, seven officers from the Indian Coast Guard, and one trainee from a friendly foreign country, were also awarded 'Wings' on successful completion of flying training………. MSL 16

**AHMEDABAD CRASH :** Civil Aviation Minister K Ram Mohan Naidu today informed that Directorate General of Civil Aviation (DGCA) has given an order for extended surveillance of the 34 Boeing 787 planes which are currently present in the Indian aircraft fleet. He added that out of them eight have already been inspected with immediate urgency. Briefing media in New Delhi today, the Minister informed that a high level committee experts from various sectors is also being formed to look into the investigation of the incident. He said that the Home Secretary will be the chairman of this committee.**(BYTE NAIDU)** The Union Minister said that immediately after the crash, Aircraft Accident Investigation Bureau, formed to investigate accidents that happen around aircrafts, was mobilized. He added AAIB has recovered the black box of the plane which is going to provide in depth insight into what would have actually happened during the crash or moments before the crash itself. …. NSD 13



**WEATHER:** Heavy rain is likely to occur at isolated places in Telangana during the next four day. The Meteorological Centre said in its daily weather report today,

that thunderstorms accompanied by lightning and gusty winds are likely to occur at isolated places in all districts of the State during the next five days. The southwest monsoon has been weak over the State. Rain occurred at a few places over Telangana during the last 24 hours, the report added……. PN 6

**NTA-NEET RESULT:** The results of Medical Entrance exam NEET UG 2025 have been declared by National Testing Agency today.The score cards are available on the official website of the exam - **ntaneet.nic.in.** Candidates can download their score card and check the merit list through the official website. Mahesh Kumar of Rajasthan has ranked first while Uttkarsh Awadhiya from Madhya Pradesh and Krishang Joshi from Maharashtra have been ranked second and third, respectively. ……. NSD

**TPCC:** Pradesh Congress Committee (TPCC) President and MLC Mahesh Kumar Goud stressed on urgent need for unity among Other Backward Classes (OBCs). He said that time has come for these communities to rise above political boundaries and assert their rightful share in all sectors of society. Speaking at the launch of the book "OBC Porubata" at party Headquarters Gandhi Bhavan Hyderabad today. Mahesh Kumar Goud pointed out historical marginalization of OBCs, who were long treated merely as vote banks. He asserted that today OBCs are demanding justice and representation, declaring our share belongs to us. The TPCC president hailed the Congress party's commitment to social justice..PN 9

**CM:** Chief Minister Revanth Reddy announced that 571 new government schools will be opened this academic year in both rural and urban areas where there are more than 20 children, marking a major expansion of educational access. The Chief Minister revealed this at a review meeting with senior officials Yesterday. in the wake of the reopening of schools. 571 new Telangana govt schools will be opened in both rural and urban areas. He said education system should include skill development courses in addition to language and subject knowledge, He stressed the importance of integrating skill development with academic learning. … PN 8



**BLOOD DONATION:** Telangana Governor and President of the Indian Red Cross Society (IRCS), Jishnu Dev Varma, inaugurated Voluntary Blood Donation Camp at Samkruthi AT Raj Bhavan Community Hall, on the occasion of World Blood Donor Day. Addressing the gathering, the Governor expressed gratitude to all voluntary blood donors for their life-saving service, describing it as an act of seva—a sacred duty towards humanity. He noted that their selfless contributions not only save lives but also hope in countless families in distress. The Governor

lauded the efforts of motivators, organisers, and CSR partners who have consistently supported the cause of voluntary blood donation..MSL

**IH PRO LEAGUE-:** The Indian men's hockey team suffered a narrow 2-3 defeat to Australia today at Antwerp in Belgium, marking their fifth straight loss in the European leg of the FIH Pro League. India initially looked strong, with forward Abhishek scoring twice to give the Men In Blue a 2-0 lead. However, Australia mounted a determined comeback, holding their nerve and securing the win in a thrilling encounter. NSD

**CPI:** CPI MLA Kunamneni Sambasiva Rao has strongly advocated for complete abandonment of the Kaleshwaram irrigation project, declaring it "useless." He emphasised that no more public funds should be allocated to it. Samba Siva Rao also took aim at former chief minister K. Chandrashekar Rao, accusing him of distancing himself from the Kaleshwaram project despite earlier boasts of his involvement. The CPI MLA asserted that, contrary to its purpose, the Kaleshwaram project has not supplied irrigation water to even one acre, with water currently being provided via the Yellampally system. SHANKAR 8

**KAVITHA:** Bharath Rashtra Samithi (BRS) MLC K Kavitha today demanded the State government to implement the BC Reservation bill once it is approved by President of India. She said in case of non implementation the party won't allow the local body elections be held in the State. She said whenever the bill is passed. ddressing the gathering, Kavitha called upon the student community to rise and lead the movement for 'Samajika Telangana. Earlier Student leaders from different organisations joined Telangana Jagruthi, the cultural and social wing of the Bharat Rashtra Samithi (BRS) in the presence of MLC Kavitha. SHANKAR 8

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 14TH JUNE, 2025**

**SDP:BL (Released at 16:35) PAGE NO: 04**

**EXCISE :** Hyderabad is set to get 24 new pubs under latest bar license allotment by the Telangana excise department. In total, 28 fresh licenses were granted across the State through a computerised lottery held yesterday at Narsingi.The allotment generated a revenue of 36.68 crore rupees for the department.Supervised by prohibition and excise commissioner C Hari Kiran, the process witnessed a massive response, especially from within the Greater Hyderabad Municipal Corporation (GHMC) limits, where 3,520 applications were received for the 24 bar licenses.

**HEADLINES :**

1. Directorate General of Civil Aviation (DGCA) gives order for extended surveillance of the 34 Boeing 787 planes currently present in the Indian aircraft fleet.

2. Air Chief Marshal Chief of Air Staff AP Singh chase Operation Sindoor showcased exceptional coordination, synergy, and integration within the armed forces.

3. Telangana Governor Jishnu Dev Varma says blood donation is a sacred duty towards humanity. Today is a World Blood Donor Day

4. CPI MLA Kunamneni Sambasiva Rao strongly advocates for complete abandonment of the Kaleshwaram irrigation project, declaring it "useless.

**ORDER :**

**AHMEDABAD CRASH – CHIEF OF AIR STAFF – CM – NTA-NEET RESULT –// BREAK// ---TPCC - BLOOD DONATION- CPI - WEATHER IIH PRO LEAGUE – KAVITHA –OTHER ITEMS IF ANY**

**భారతీయ జనతా పార్టీ**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సంస్థల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చెశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం " అని ప్రభాకర్ జోస్యం చెప్పారు. ఈ రోజు పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.... జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట విచారణకు ఇటీవల హాజరైన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు.. క్యాబినెట్ నిర్ణయం మేరకే అంతా జరిగిందని తప్పుడు సమాధానం ఇచ్చారని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు కాళేశ్వరం ప్రాజెక్టులో తప్పులు జరుగుతున్నా సరిచేయలేదని ఆరోపించారు. తమ్మిడిహట్టి నుంచి కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రాంతాన్ని రాజకీయ కారణాలతోనే మార్చారని ఆరోపించారు. పిఎస్